క్లుప్తంగా

కంప్యూటర్ అందజేత


కంప్యూటర్ అందిస్తున్న వైద్యుడు

లక్ష్మణచాంద: మండలంలోని పీచర ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు అదే గ్రామానికి చెందిన వైద్యుడు దామోదర్‌రెడ్డి దంపతులు రూ.50 విలువైన కంప్యూటర్ విరాళంగా అందజేశారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. దాతలు, హెచ్‌ఎం సాయికృష్ణ తదితరులు ఉన్నారు.

పార్‌పెల్లితండాలో వైద్యశిబిరం


రక్త నమూనాలు సేకరిస్తున్న సిబ్బంది

లక్ష్మణచాంద: మండలంలోని పార్‌పెల్లితండాలో మంగళవారం వైద్యశిబిరం నిర్వహించారు. పార్‌పెల్లి ఆరోగ్య ఉపకేంద్రం సిబ్బంది జ్వర పీడితులను గుర్తించి రక్త నమూనాలు సేకరించారు. ఈసందర్భంగా వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఇందులో సిబ్బంది శివకృష్ణ, కల్యాణి, కళ తదితరులు ఉన్నారు.

హిందూ ఉత్సవ కమిటీ ఏర్పాటు

సారంగపూర్: మండలంలోని జామ్ గ్రామంలో 70మంది యువకులతో మంగళవారం గ్రామస్తుల ఆధ్వర్యంలో హిందూ ఉత్సవ కమిటీ ఏర్పాటు చేశారు. కమిటీ అధ్యక్షుడిగా విలాస్, ఉపాధ్యక్షుడిగా ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా జంగం నవీన్, ప్రచార కార్యదర్శులుగా తిరుమలచారి, మధుకర్, అల్లాడి నర్సయ్య, తాండ్ర అవేందర్, సలహా సభ్యులుగా గణేష్, నవీన్, దిలీప్, లక్ష్మణ్, బొడ్డు లక్ష్మణ్, తదితరులను ఎన్నుకున్నారు. హిందూ పండుగలను సంప్రదాయబద్ధంగా నిర్వహించే బాధ్యత కమిటీదేనని ప్రజలు సహకరించాలని విలాస్ కోరారు.

నూతన నియామకం


నియామక పత్రం అందుకుంటున్న శరత్

ఖానాపూర్: ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని సుర్జాపూర్ గ్రామానికి శరత్‌కుమార్ నియమితులయ్యారు. మంగళవారం హైదరాబాద్‌లోని బీసీ సంక్షేమసంఘ భవనంలో జరిగిన సమావేశంలో జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా నియామకపత్రం అందుకున్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

సాఠే జయంతి


నివాళులర్పిస్తున్న నాయకులు

భైంసారూరల్: మండలంలోని వానల్‌పాడ్ గ్రామంలో మంగళవారం అన్నాబావు సాఠే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముత్యంరెడ్డి, శ్రీనివాస్, రాంకుమార్, భోజన్న, పంచాయతీ కార్యదర్శి గాయత్రి తదితరులు ఉన్నారు.

పంటలు పరిశీలన


దౌలతాబాద్‌లో పరిశీలిస్తున్న దినేశ్

తానూరు: మండలంలోని దౌలతాబాద్, బోంద్రట్ గ్రామంలో సోయా, పత్తి పంటలను మంగళవారం వ్యవసాయ శాస్త్రవేత్త అకుల దినేశ్ పరిశీలించారు. ఇటీవలి వర్షాలకు పంటలు దెబ్బతింటుండటంతో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. ఏఈవోలు, రైతులు తదితరులు ఉన్నారు.

చెడుకు దూరం ఉండాలి


అవగాహన కల్పిస్తున్న లక్ష్మణ్

కుంటాల: మత్తు వ్యసనాలకు దూరం ఉండి చదువుపై దృష్టి సారించాలని టీజీఎన్ఎస్ సోల్జర్, స్పెషల్ ట్రైనర్ వాడేకర్ లక్ష్మణ్ సూచించారు. మంగళవారం మండలంలోని కల్లూరు వాసవి పాఠశాలలోని విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే దుష్పరిణాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు సాయిలు, గట్టుపల్లి శ్రీనివాస్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి ప్రతిమలే ముద్దు

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మంగళవారం ముందస్తు వినాయకచవితి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి బంకమట్టితో లంబోదరుడి ప్రతిమలు తయారు చేశారు. చిన్నారులు తమ చిట్టి చేతులతో వివిధ రూపాల్లో విగ్రహాలను తీర్చిదిద్దారు. అనంతరం విగ్రహాలను పలువురికి ఉచితంగా అందించారు. రసాయనాలతో చేసిన విగ్రహాలతో కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. – సాక్షి నెట్‌వర్క్



నిర్మల్‌లోని కస్బా ఉన్నత పాఠశాలలో తయారు చేసిన మట్టి ప్రతిమలతో టీచర్లు, విద్యార్థులు


భైంసారూరల్: మహాగాంలో ప్రతిమను సిద్ధం చేస్తున్న ఉపాధ్యాయుడు, విద్యార్థి


నిర్మల్‌లో మంజులాపూర్ ఉన్నత పాఠశాలలో తయారీపై అవగాహన కల్పిస్తున్న ఆర్ట్ టీచర్


సారంగపూర్ : జామ్ గురుకులంలో


కుంటాల కేజీబీవీలో ప్రతిమలతో విద్యార్థినులు


నిర్మల్‌లోని విజయ హైస్కూల్‌లో..


కడెం కేజీబీవీలో విద్యార్థినులు, టీచర్లు..


నిర్మల్‌లోని శాంతినికేతన్ పాఠశాలలో గణేశుడి ఆకారంలో కూర్చున్న విద్యార్థులు


విద్యార్థుల చేతుల్లో రూపుదిద్దుకున్న గణనాథుడు


దస్తురాబాద్ ప్రాథమిక పాఠశాలలో మట్టి ప్రతిమలతో విద్యార్థులు


లక్ష్మణచాంద : వద్యాల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో..


మామడ : పరిమండల్‌లో ఉన్నత పాఠశాలలో..

ఆపదలో రక్తదానం

లక్ష్మణచాంద: మండలకేంద్రానికి చెందిన అరటి లక్ష్మి అనే మహిళ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో అనారోగ్యంతో మంగళవారం చేరింది. ఆపరేషన్ నిమిత్తం మహిళకు రక్తం ఎక్కించాలని వైద్యులు కుటుంబసభ్యులకు సూచించారు. ఈ విషయం తెలుసుకున్న లక్ష్మణచాందకే చెందిన బిట్లింగ్ రజనీకాంత్ అనే యువకుడు ఆసుపత్రికి వెళ్లి రక్తదానం చేశాడు. ఆయనకు మహిళ కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

4న మహాసభ

ఖానాపూర్: మండలంలోని మస్కాపూర్ సీఎంరావు ఫంక్షన్‌హాల్‌లో వచ్చే నెల 4న సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా రెండో మహాసభ నిర్వహించనున్నట్లు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేశ్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని విశ్రాంతి భవంలో విలేకరులతో మాట్లాడారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేపట్టే ఈ సభకు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి రమన్, సీఐటీయూ కోశాధికారి రాములు, తదితరులు హాజరవుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్మికులు లక్ష్మి, విజయ, భాను, మంజుల తదితరులున్నారు.

ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి


మాట్లాడుతున్న ఎస్సై జుబేర్

తానూరు: గణేశ్ ఉత్సవాలను శాంతి యుతంగా జరుపుకోవాలని ఎస్సై షేక్ జుబేర్ సూచించారు. మంగళవారం మండలంలోని కోలూరు గ్రామంలో ఏర్పాటు చేసిన శాంతి కమిటీ సమావేశంలో మాట్లాడారు. అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. గణేశ్ మండపాల వద్ద విద్యుత్ సరఫరా తీసుకునే ముందు జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో ఏఎస్సై భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి

- ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

భైంసారూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని.. తల్లిదండ్రులు తమ పిల్లలను సర్కారు బడుల్లోనే చేర్పించాలని ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. మంగళవారం మండలంలోని బాబుల్‌గాం గ్రామంలో మూతబడిన పాఠశాలను ఎమ్మెల్యే రామారావు పటేల్, అధికారులతో కలిసి పునఃప్రారంభించారు. పాఠశాలలో విద్యార్థులు లేకపోవడంతో 12 ఏళ్ల కిందట మూసివేశారు. ప్రస్తుతం గ్రామానికి చెందిన 21 మంది విద్యార్థులు సమీపంలోని మాటేగాం పాఠశాలకు వెళ్తున్నారు. దీంతో అధికారులు ఉపాధ్యాయుడిని నియమించి గ్రామంలో పాఠశాలను తెరిచారు. దీంతో విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఈవో రామారావు, ఎంఈవో సుభాష్, ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అబ్దుల్ రజాక్, బీజేపీ మండలాధ్యక్షురాలు సుష్మారెడ్డి, సంజీవ్‌రెడ్డి, ఉపాధ్యాయులు, నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.


భైంసారూరల్: పాఠశాల ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్, అధికారులు

చదువుతోనే సమాజంలో మార్పు

కుంటాల: చదువుతోనే సమాజంలో మార్పు సాధ్యమని.. అన్నభావు సాఠేను ఆదర్శంగా తీసుకొని ముందుకుసాగాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని అంబకంటి గ్రామంలో అన్నభావు సాఠే విగ్రహం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు పోరాడిన మహానుభావుడు మందకృష్ణ మాదిగని గుర్తు చేశారు. ప్రధాని మోదీ వర్గీకరణకు మద్దతివ్వడంతో ఆయన శ్రమ ఫలించిందన్నారు. సాఠే జయంతిని అధికారికంగా నిర్వహించేలా అసెంబ్లీలో ప్రస్తావిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు గజ్జారాం, రజాక్, విగ్రహ దాత పిప్పర వెంగళరావు, దేవిదాస్, పసుల నవీన్, శేఖర్‌రావు, సుధాకర్, చిన్నారెడ్డి, గంగయ్య, రమేశ్, ఎమ్మార్పీఎస్ నేతలు గంగాధర్, ఆనంద్, సుధాకర్, దిగంబర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలల్లో వనమహోత్సవం

ముధోల్: మండలకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం వనమహోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు, రావి, మర్రి, వేప మొక్కలు నాటారు. ప్రిన్సిపాల్ కె.బుచ్చయ్య, పలువురు ఆధ్యాపకులు తదితరులు ఉన్నారు.

భైంసాటౌన్: పట్టణంలోని జీఆర్‌పీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వనమహోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా అధ్యాపకులు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ప్రిన్సిపాల్ బుచ్చయ్య మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి సంరక్షించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రఘునాథ్, అధ్యాపకులు ఉన్నారు.


ముధోల్‌లో మొక్క నాటుతున్న అధ్యాపకులు

మహాధర్నాకు ఉపాధ్యాయులు తరలిరావాలి

దస్తురాబాద్:ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర పీఆర్టీయూ సంఘం పిలుపు మేరకు సెప్టెంబర్ 1న హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద చేపట్టే మహాధర్నాకు ఉపాధ్యాయులు తరలి రావాలని పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ సభ్యుడు కోట వేణు కోరారు. మంగళవారం మండలంలోని రేవోజీపేట, బుట్టాపూర్, గొడిసీర్యాల, మున్యాల, దస్తురాబాద్ జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో మహాధర్నా పోస్టర్ ఆవిష్కరించారు. పీఆర్‌టీయూ మండలాధ్యక్షుడు వెంకటరమణ, గంగాధర్, శ్రీనివాస్, కొమురయ్య, రవీందర్ తదితరులు ఉన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న పీఆర్టీయూ నాయకులు

పచ్చందనమే.. పచ్చదనమే


కస్రా గ్రామంలో ఇరువైపులా పచ్చని చెట్లు

కుభీర్: మండలంలోని వివిధ గ్రామాలకు వెళ్లే మార్గంలో రోడ్లకు ఇరువైపులా పచ్చదనం కనువిందు చేస్తోంది. గతంలో నాటిన మొక్కలను సంరక్షించడంతో ప్రస్తుతం చెట్లుగా మారాయి. దీంతో ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించే ప్రజలతో పాటు ఉదయం, సాయంత్రం వాకింగ్‌కు వచ్చే పాదచారులను ఈ చెట్లు ఆకట్టుకుంటున్నాయి. దీంతో కొందరు ఈ చెట్లే కిందే సేదతీరుతున్నారు.

గ్రామాల్లో సుందరంగా చెట్లు..

కుభీర్ నుంచి భైంసా వెళ్లే మార్గంలో, కస్రా ఎక్స్ రోడ్ నుంచి కస్రావరకు, కుభీర్ నుంచి పల్సి వరకు, కుభీర్ నుంచి జామ్‌గాం వరకు, కుభీర్ నుంచి బెల్గాం వరకు, పార్డి(బి) నుంచి భైంసా రోడ్డు, హల్దా నుంచి చాత రోడ్డు, శివుని నుంచి చాతా వరకు రోడ్లు పచ్చని చెట్ల అందాలు వచ్చిపోయే వారిని మంత్రముగ్ధుల్ని చేస్తున్నాయి.


పార్డి(కె) గ్రామం వెళ్లే మార్గంలో..


కుభీర్ నుంచి భైంసా వెళ్లే మార్గంలో..

'అనర్హులను ఇళ్లు ఖాళీ చేయించాలి'

ఖానాపూర్: పట్టణంలోని కుమురంభీం చౌరస్తాలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలోని అనర్హులను ఖాళీ చేయించి అర్హులకు ఇళ్లను కేటాయించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేశ్, ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి అల్లిపు పీటర్ డిమాండ్ చేశారు. అర్హులకు న్యాయం చేయకుంటే వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో బాధితులతో కలిసి అసెంబ్లీని ముట్టడిస్తామని నాయకులు హెచ్చరించారు. మంగళవారం పట్టణంలో పేదలతో నిర్వహించిన విస్తృత సమావేశంలో చర్చించారు. వారు మాట్లాడుతూ ఇల్లు, ఉద్యోగాలు, ప్లాట్లు, వ్యవసాయ భూములు ఉన్న వారికి కేటాయించిన ఇళ్లను రద్దు చేయాలని కోరారు. అవసరమైతే ఇళ్లలో ఉన్న వారి నుంచి ఆస్తులు లేవని సెల్ఫ్ అఫిడవిట్ తీసుకోవాలని సూచించారు. సమావేశంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భూక్య సురేందర్, ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం లింగన్న, బాధిత పేదలు ఉన్నారు.

ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు

భైంసాటౌన్: గణేశ్ నవరాత్రోత్సవాల నేపథ్యంలో పట్టణంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీఐ జి.గోపినాథ్ తెలిపారు. మంగళవారం పట్టణంలో ఆయన మాట్లాడారు. సెక్టార్‌కు ఎస్సై చొప్పున ఏడు సెక్టార్లకు ఏడుగురికి ఉన్నతాధికారులు బాధ్యతలు అప్పగించినట్లు పేర్కొన్నారు. పట్టణంలోని అనుమానితులు, అపరిచితులు, అసాంఘిక శక్తులు చొరబడకుండా 12 చోట్ల పోలీస్ పికెటింగ్‌లు ఏర్పాటు చేశామని.. నిరంతరం బైక్, కార్ పెట్రోలింగ్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. శాంతియుత వాతావరణంలో ఉత్సవాల నిర్వహణకు అన్ని చర్యలు తీసుకున్నట్లు వివరించారు.

బొర్ర గణేశుడి ఆలయంలో మట్టి ప్రతిమ


- ఏటా గుడిలో ప్రతిష్ఠించి పూజలు
- తరలివస్తున్న భక్తులు

బాసర: మండలకేంద్రంలోని పురాతన బొర్ర గణేశుడి ఆలయంలో 2014 నుంచి ఏటా వినాయకచవితి పండుగకు లంబోదరుడిని ప్రతిష్ఠించి పూజలు చేస్తుంటారు. పర్యావరణ పరిరక్షణకు రసాయనాల్లేని మట్టి ప్రతిమను ఏర్పాటు చేసి నవరాత్రులు ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. సాధారణంగానే ఈ ఆలయంలో నిత్య పూజలు, సంకష్టహర చతుర్థి రోజున ప్ర త్యేక అభిషేకాలు జరుపుతుంటారు. మొదటి మూడేళ్లు ఇక్కడే మట్టితో తయారు చేయగా.. ఆ త ర్వాతి నుంచి రసాయనాల్లేని విగ్రహాన్ని నిజామాబాద్ జిల్లా నుంచి కొనుగోలు చేసి తీసుకొస్తున్నారు.

ఆలయ విశిష్టత ఇది..

ఈ ఆలయంలో ఉన్న రాతి విగ్రహం అరుదైన పురాతన ద్విభుజ గణపతి ప్రతిమగా చెప్పుకొంటారు. సుమారు 1300 ఏళ్ల నాటి ఈ గణనాథుడి ప్రతిమ 5 అడుగుల ఎత్తు 4 అడుగుల వెడల్పుతో లలితాసనంలో కూర్చుని ఉంటుంది. జైన శైలిలో ఉన్న ఈ విగ్రహాన్ని పోలిన గణపతులు బోధన్, భైంసాలలో కూడా దర్శనమిస్తాయి. వాటన్నింటికంటే ఇదే పెద్ద విగ్రహం. సమీప గ్రామాల ప్రజలు ఈ గణపతి విగ్రహం వద్ద పూజలు చేసేందుకు ఆలయానికి వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. ఆలయంలో నందీశ్వరుడి విగ్రహంతోపాటు నవగ్రహాలు, శివుడు, హనుమంతుడి దేవతమూర్తులు కొలువుదీరాయి.


బొర్ర గణేశ్‌గల్లీలోని రాతి గణపతి ఆలయం


రాతి విగ్రహం


కొలువుదీరే మట్టి ప్రతిమ

సంతోషంగా ఉంది



పర్యావరణానికి హాని కల్గకుండా మట్టి ప్రతిమలనే పూజించడం సంతోషంగా ఉంది. ఇలా చేస్తేనే ఆ వినాయకుడి అనుగ్రహం మాపై ఉండి పూజఫలం దక్కుతుందని మా నమ్మకం. – బాలకృష్ణ మహరాజ్, అర్చకులు

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి


కడెం: వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు


మామడలో వినతిపత్రం ఇస్తున్న నాయకులు

కడెం: ఇటీవలి భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బీ జేపీ మండలాధ్యక్షుడు కాశవేణి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బీజేపీ నాయకులతో కలిసి తహసీల్దార్ ఆర్.ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేశారు. రాపర్తి శ్రీనివాస్, మోహన్‌నాయక్, కృష్ణ, రమేశ్, శ్రీరాం, ప్రవీణ్, తిరుమల్ ఉన్నారు.

మామడ: నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని బీజేపీ మండలాధ్యక్షుడు రంజిత్‌కుమార్ అన్నారు. బీజేపీ మండలశాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రావుకు వినతిపత్రం అందించారు. అర్హులకు పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. బీజేపీ నాయకులు కోండ్ర రాజారెడ్డి, చిన్నారెడ్డి, శ్రీనివాస్, రవి, సురేందర్, పవన్, రాజు, గోవర్ధన్‌రెడ్డి, అశ్విన్ పాల్గొన్నారు.

ముధోల్: రైతుల సమస్యలు పరిష్కరించాలని భారతీయ కిసాన్ సంఘ్ మండల కమిటీ సభ్యులు, రైతులు తహసీల్దార్ శ్రీలతకు వినతిపత్రం అందజేశారు. సభ్యులు, రైతులు తదితరులున్నారు.

హెచ్‌ఎంలతో సమీక్ష


మాట్లాడుతున్న ఎంఈవో అశోక్

లక్ష్మణచాంద: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలతో లక్ష్మణచాందలోని మండల విద్యావనరుల కేంద్రంలో మంగళవారం ఎంఈవో అశోక్ వర్మ సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ ద్వారా బేస్ లైన్, మిడ్ లైన్లలో మార్కులను అప్లోడ్ చేయడం, నోట్‌బుక్‌లు, పాఠ్యపుస్తకాల వివరాలను నమోదు చేయాలని ఎంఈవో సూచించారు. విద్యార్థుల వర్క్ బుక్‌లను చూసి అందులో సంతకాలు చేయాలన్నారు. తరగతి పీరియడ్ ప్లాన్‌లో గ్రంథాలయ తరగతులు, ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ తరగతులను నిర్వహించాలని సూచించారు. హెచ్‌ఎంలు, ఎమ్మార్పీలు, సీఆర్పీలు పాల్గొన్నారు.